

కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు


కృష్ణారావుకు మద్దతు తెలుపుతున్న బాలానగర్ నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు


మాధవరం కృష్ణారావుకు మద్దతు తెలుపుతున్న ఎంఐఎం పార్టీ నేతలు


కేపీహెచ్‌బీ కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శిరీషాబాబారావు


కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న కార్పొరేటర్ సత్యనారాయణ

# మరోసారి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ఇంటింటికీ ప్రచారంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, నవంబర్ 4 : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన రోడ్ షో చేపట్టారు. చిత్తారమ్మానగర్‌లోని డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో లబ్ధిదారులను కలిసి  కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. కోమటిబస్తీలో పర్యటించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భైరవ స్వామి ఆలయం వద్ద కంసాలి అసోసియేషన్ వారు కృష్ణారావుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

**ఎంఐఎం సంపూర్ణ మద్దతు**


కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4 : కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావకు ఎంఐఎం పార్టీ నేతలు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం ఎంఐఎం ముఖ్య నాయకులంతా సమావేశమై మాధవరం కృష్ణారావుకు మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంఐఎం నేతలు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరిని సొంత బిడ్డల్లా చూసుకుంటున్నారని తెలిపారు.

- కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4 : కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో తాగునీటి కష్టాలను తీర్చి.. ఏండ్ల తరబడి నిలిచిపోయిన జీహెచ్ఎంసీ స్విమ్మింగ్‌పూల్, ఇండోర్ స్టేడియం పనులను పూర్తి చేసిన మాధవరం కృష్ణారావును మరోసారి ఆశీర్వదించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు ప్రజలను కోరారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కృష్ణారావు గెలుపు కోసం కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇంటింటికీ ప్రచారం చేశారు.


బాలానగర్‌లో ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు


ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

- కేపీహెచ్‌బీ కాలనీలో ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరించిన మాధవరం కృష్ణారావుకు ఓటేసి భారీ మెజార్టీని అందించాలని ఓటర్లను కార్పొరేటర్ శిరీషాబాబూరావు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేపీహెచ్‌బీ కాలనీ 3వ రోడ్డులో ఇంటింటికీ ప్రచారం చేశారు.
- కూకట్‌పల్లి బిడ్డ మాధవరం కృష్ణారావు గెలుపు కోసం కారు గుర్తుకు ఓటేయాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. కూకట్‌పల్లిలో యాదవబస్తీ, శాంతినగర్‌లలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.
- అల్లాపూర్,నవంబర్4:బీఆర్ఎస్‌పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని అల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలపుకోసం  అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ లో పార్టీశ్రేణులతో కలిసి కార్పొరేటర్ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
- మూసాపేట, నవంబర్4: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని, కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు ఖాయమని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు.


కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్


మూసాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు

## మాధవరం కృష్ణారావుకే మా మద్దతు



ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తమ మద్దతు ప్రకటించారు. శనివారం మల్లికార్జునకాలనీలోని కార్పొరేటర్ నర్సింహయాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి  ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మా మద్దతు....మాధవరం కృష్ణారావునే గెలిపిస్తామని బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన ఆర్యవైశ్యసంఘం సభ్యులు తేల్చి చెప్పారు. –బాలానగర్, నవంబర్ 4

# చెరువులు.. ఆహ్లాద కేంద్రాలు

- రూ.690 కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రాలు
- రూ.50 కోట్లతో రంగధాముని చెరువు సుందరీకరణ

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4 : నాడు నగరలోని చెరువులన్నీ స్వచ్ఛమైన నీరు.. జలరాసులు, జీవరాసుల సందడితో కళకళలాడుతుండేవి. నగర జనాభా పెరగడం.. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా చెరువులన్నీ వైభవాన్ని కోల్పోయాయి. చెరువుల్లోకి మురుగునీరు చేరడంతో.. నీటి ఆధారంగా జీవించే జలజీవరాసులు, పశుపక్షాదుల మనుగడకే ముప్పు వాటిల్లింది. పదేండ్ల కిందట ఈ పరిస్థితిని చూసి చలించిపోయిన సీఎం కేసీఆర్ నగరంలోని చెరువులన్నింటిని సుందరీకరించడంపై ప్రత్యేక దృష్టిని సారించారు. అనతికాలంలోనే ఆయా ప్రాంతాల్లోని చెరువులన్నీ ఆహ్లాదకరమైన కేంద్రాలుగా మారాయి. మరోవైపు చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా ఎస్టీపీలను ఏర్పాటు చేస్తుండడంతో.. నాడు కళాహీనంగా ఉన్న చెరువులన్నీ నేడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడుతున్నాయి.

**మంత్రి కేటీఆర్ సహకారంతో..**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ముళ్లకత్వ చెరువు, సున్నం చెరువు, మైసమ్మ చెరువు, కాముని చెరువు, రంగధాముని (ఐడీఎల్) చెరువు, నల్లచెరువు, కాజాకుంట, బోయిన్‌పల్లి చెరువులు ఉన్నాయి. పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో పాటు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి ఫలితంగా చెరువులన్ని ఆహ్లాదకరమైన కేంద్రాలుగా మారుతున్నాయి.

- కూకట్‌పల్లి రంగధాముని (ఐడీఎల్) చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దే పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ చెరువు సుందరీకరణ కోసం రూ.50 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయగా ఇప్పటికే రూ.8 కోట్లతో చేపట్టిన రంగధాముని ఫ్రంట్ లేక్ పార్కును ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా ప్రత్యేక పైప్‌లైన్ల నిర్మాణం కోసం రూ.19.3 కోట్లు కేటాయించగా ఈ పనులు మొదలయ్యాయి.
- కేపీహెచ్‌బీ కాలనీ సమీపంలోని ముళ్లకత్వ చెరువు చుట్టూరా కంచెను ఏర్పాటు చేస్తూ దానికనుగుణంగా వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నారు.
- సున్నం, కాముని, మైసమ్మ చెరువుల పరిరక్షణ కోసం చెరువుల చుట్టూరా కంచెను ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తున్నారు.


కూకట్‌పల్లిలోని రంగధాముని చెరువు

- కూకట్‌పల్లి నల్ల చెరువు చుట్టూరా వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు.
- ఓల్డ్ బోయిన్‌పల్లిలోని హస్మత్‌పేట చెరువును రూ.14 కోట్లతో ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు.

**వేగవంతంగా పనులు...**

చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా ఉండేందుకు ఆయా చెరువుల వద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ)లను ఏర్పాటు చేసే పనులు జోరుగా సాగుతున్నాయి. నియోజకవర్గంలో ప్రధాన చెరువులతో పాటు ఫతేనగర్ ప్రధాన నాలాపై రూ.690.15 కోట్లతో ఎస్టీపీ పనులను ప్రారంభించారు.

**గుర్రపుడెక్క తొలగింపు..**

చెరువులలో మురుగునీరు చేరడం వల్ల చెరువులన్ని గుర్రపుడెక్కతో పచ్చని మైదానాలను తలిపించేవి. మురుగునీరు, గుర్రపుడెక్కతో దోమలు వృద్ధిచెంది సమీపంలోని కాలనీలపై దోమలు దండయాత్ర చేసేవి. ఈ సమస్యను అధిగమించేందుకు చెరువులలోని గుర్రపుడెక్కను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు.